క్లుప్తంగా

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



వాజేడు: మండల పరిధిలోని బొల్లారం గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. కేసీఆర్ చేసిన చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. అలాగే కారుగుర్తుకు ఓటేసి వెంకట్రావును గెలిపించాలని జెడ్పీటీసీ తల్లడి పుష్పలత కోరారు. శుక్రవార రాత్రి మహిళలతో కలిసి జెడ్పీటీసీ తల్లడి పుష్పలత ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

'గిరిజనుల కోసమే దేవర్ కమిషన్'

మంగపేట: దేవర్ కమిషన్‌ను గిరిజనుల కోసం 1961లో నియమించారని మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1/1959,1/1970 గిరిజన చట్టాలు రాజ్యాంగ బద్ధమైనవని పేర్కొన్నారు. 1936లో గిరిజనులు నివసించే ప్రాంతాలు, వెనుక బడిన ప్రాంతాలుగా మినహాయింప బడ్డ ప్రాంతాలుగా ప్రకటించారని, 1959 షెడ్యూల్ ప్రాంతాలలో బదిలీ నిబంధన చేసే వరకు 1917లో చట్టమే ఆంధ్రాలో అమలులో ఉందన్నారు. గిరిజనుల హక్కుల రక్షణ కోసం నిజాం ప్రభుత్వం 1945, 1946 గిరిజనుల ప్రయోజనాలను కాపాడేందుకు ఒక సాంఘిక సేవా శాఖ నిజాం ప్రభుత్వం ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాల చట్టం చేశారన్నారు. గిరిజన చట్టాలపై అవగాహన లేకుండా చట్టాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా మాట్లాడొద్దన్నారు.

నోబ్యాగ్ డే



మంగపేట: మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రావుల భాస్కర్ రావు ఆధ్వర్యంలో శనివారం నోబ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి, సంభాషణ నైపుణ్యాలను పరస్పర జీవన సంబంధాలను సానుభూతి, సమానుభూతి నిర్ణయం తీసుకునే నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, నారాయణ, జమున, రాజ్యలక్ష్మి, పావని, ఆస్మాబేగం, పద్మ, లక్ష్మీనారాయణ, సురేందర్ పాల్గొన్నారు.

'నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలు అర్థరహితం'

మంగపేట: గిరిజనేతర సమావేశంలో సీబీఐ మాజీ డైరెక్టర్ మన్నె నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలు అర్థహితమని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. మండలంలోని ముక్కుడుపోచమ్మ ఆలయ ఆవరణలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. గిరిజనేతరులు తమ హక్కుల కోసం పోరాడుతున్నామని చెపుతూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. సివిల్ సర్వెంట్‌గా పనిచేసిన వ్యక్తికి ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేకపోవడం హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కోకన్వీనర్ రమనాల లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, కబ్బాక శ్రావణ్‌కుమార్, జిల్లా నాయకులు పూనెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, మల్లెల రాము పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే



చాయ్ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి



షాపులో ప్రచారం నిర్వహిస్తున్న నాగజ్యోతి

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

ములుగు: ములుగు జిల్లాను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ములుగు పట్టణంలో వాణిజ్య సముదాయాల్లో వ్యాపారస్తులను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సీతక్కకు లేదని అన్నారు. కనీసం సొంత ఊరులో కూడా పూర్తి స్థాయిలో మంచి నీళ్ల ఇవ్వలేక పోయిందన్నారు. తాను సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు ములుగులో చేసిన అభివృద్ధి ఏంటో 20 ఏళ్ల రాజకీయంలో ఉన్న సీతక్క చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాలు చేశారు. గట్టమ్మ సాక్షిగా సవాల్ స్వీకరించాలని అన్నారు. మల్లంపల్లి మండలం ప్రకటన, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ శ్రీదేవి, దివంగత మంత్రి చందూలాల్ తనయుడు ధరం సింగ్, మాజీ ఎంపీపీ మసర గాని వినయ్ కుమార్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు శరత్, సుదీర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి కేసీఆర్‌ను గద్దెదించాలి



ఎస్ఎస్ తాద్వాయి: సీతక్కకు స్వాగతం పలుకుతున్న మహిళలు



ఎస్ఎస్ తాద్వాయి: మాట్లాడుతున్న సీతక్క

● కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క

ఎస్ఎస్‌తాద్వాయి: కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్‌ను గద్దెదించాలని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సీతక్క ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల కష్టాల్లో వెన్నంటూ ఉంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రిగా ప్రజా సేవకురాలుగా ఈప్రాంతాన్ని అద్భుతమైన అభివృద్ధి చేస్తానన్నారు. సీతక్క సమక్షంలో 30 వివిధ పార్టీకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మండల గౌరవ అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు రేగ కల్యాణి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్‌హుస్సేన్, మండల ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గంగారం: ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క గెలుపు కోరుతూ గంగారం మండలంలోని మడగూడెం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గోవిందరావుపేట: ఎమ్మెల్యే సీతక్కతోనే మహిళ సాధికారత వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత అన్నారు. మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మాదవి, జాడి జ్యోతి, రజిత, రమ, స్రవంతి, స్వరూప, సుగుణ, శాంత, భద్రమ్మ, గడెం వసంత, మల్లమ్మ, మౌనిక, శివకళ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): కాంగ్రెస్ పార్టీతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పేర్కొన్నారు. శనివారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండలంలోని వంట కార్మికులను, హమాలి కార్మికులను కలిసి సీతక్కను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి నర్సయ్య, శోభ, ప్రమీల, శారద పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

ఏటూరునాగారం: రాష్ట్ర సాధన కోసం అన్నింటిని భరించి తెగించి సాధించి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం పాలిస్తోందని, ఆ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, రాష్ట్ర నాయకులు చింత కింది కుమారస్వామి, సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోపిడీ పాలన చేసిన బీఆర్ఎస్‌ను ఓడించి సీతక్కను గెలిపించాలన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

టేకుమట్ల: ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ దాసారపు వేణుచందర్ హెచ్చరించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని రామకిష్టాపూర్(వి), వెలిశాల, రామకిష్టాపూర్(టి)లో చిట్యాల సర్కిల్ సీఐ వేణుచందర్, ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం సీఆర్‌పీఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. ఓటు వినియోగం, శాంతి భద్రతలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, మొగుళ్లపల్లి ఎస్సైలు జంగిలి రమేష్, శ్రీధర్, ఏఎస్సైలు అమరేందర్‌రెడ్డి, ఇంతియాజుద్దిన్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మహేందర్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంతోపాటు చిన్నకోడేపాక, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి గ్రామాల్లో సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదిదరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: అవగాహన కల్పిస్తున్న సీఐ వేణుచందర్

మొగుళ్లపల్లి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రంగాపూర్, ఇస్సిపేట, పాత ఇస్సిపేట గ్రామాల్లో ఎస్సై శ్రీధర్, ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన రహదారుల వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహదేవపూర్: మండలంలోని ఆంబట్‌పల్లి, సూరారం గ్రామలలో కేంద్ర బాలగాలతో శనివారం సీఐ కిరణ్‌కుమార్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్, పలిమెల ఎస్సై తమాషారెడ్డి పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



నిరసన తెలుపుతున్న మహిళలు

కాటారం: మండలంలోని గోపాలపూర్‌లో తాగు నీటి కోసం మహిళలు శనివారం రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదని తెలిపారు. పాలకులు, అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని సమస్య పరిష్కరించేంత వరకు ఊరుకునేది లేదని భీష్మించారు. ఆందోళన సమాచారం తెలుసుకున్న ఎంపీఓ ఉపేంద్రయ్య తాగునీటి సరఫరా జరిగేలా చూస్తామని ఫోన్ ద్వారా హామీ ఇచ్చారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.

భక్తులకు పాల పంపిణీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు మహదేవపూర్‌కు చెందిన జీవన్‌రెడ్డి-రజనీ దంపతులు శనివారం పాలు పంపిణీ చేశారు. వారి వెంట ధర్మకర్తలు సమ్మయ్య, రాంరెడ్డి, మాజీ ధర్మకర్త తిరుపతిరెడ్డి, దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ములుగు రూరల్: కల్లుగీత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మండల పరిధిలోని జంగాలపల్లి, ఇంచర్ల కల్లుగీత కార్మికులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్మికులు వృత్తిరీత్యా ప్రమాదాలకు గురికాకుండా సేఫ్టీ మోకులను అందిస్తామన్నారు. ద్విచక్రవాహనాలను పంపిణీ చేస్తామని హామీనిచ్చి కార్మికులను మోసం చేశారన్నారు. ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే బీఆర్ఎస్ నాయకులను కార్మికులు నిలదీయాలన్నారు. ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికుల ఆరాధ్య దైవాల గుళ్లు కట్టిస్తామని చేసే మోసపూరిత వాగ్దానాలను నమ్మకూడదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ప్రమాదాలకు గురైన కల్లుగీత కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొడిగె భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన రవిగౌడ్, కునూరు అశోక్‌గౌడ్, మునిపల్లి కుమార్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవిగౌడ్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

రేగొండ: మండలంలోని రాయపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు శనివారం నోట్‌బుక్స్, స్టేషనరీ, బ్యాగులను పంపిణీ చేశారు. వరంగల్ రిజర్వ్ ఎస్సై రవితేజ, ములుగు ఎస్సై రాకేష్, సీఐఎస్ఎఫ్ అఖిల్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవితేజ మాట్లాడుతూ.. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో స్వచ్ఛంద సంస్థ ద్వారా మరిన్ని సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సంతోష్, గంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.



బుక్స్ అందజేస్తున్న పోలీస్ అధికారులు

నాపాక ఆలయాన్ని అభివృద్ధి చేస్తా..

● బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

చిట్యాల: ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తే నాపాక ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి, నైన్‌పాక గ్రామాల్లో బీజేపీ భరోసా యాత్రలో భాగంగా గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం నైన్‌పాకలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నానని ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నారాయణరెడ్డి, మాచర్ల రఘు, గొర్రె శశి, ఉడుత వనక్క, చెక్క నర్సయ్య, పిట్టల నాగరాజు, రాజేష్, రవీందర్, వీరస్వామి పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరిగి నాయకులు శనివారం ప్రచారం చేశారు.

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గం కాపాడుకోవడం కోసం బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో దొంగల రాజేందర్, 29 వార్డులో వార్డు అధ్యక్షుడు ఈర్ల మల్లికసదానందం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఆవుల సంతోష్, భూత్ అధ్యక్షుడు సిలువేరు కార్తీక్, తాండ్ర హరీష్, దాసరి సంతోష్ ఉన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ కష్టాలే..

● బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



శాయంపేట: ఎమ్మెల్యే గండ్రకు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

శాయంపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కరెంట్ కష్టాలు తప్పవని భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల, వసంతాపూర్, గంగిరేణిగూడెం సూర్యనాయక్‌తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో శనివారం ప్రజా ఆశీర్వాద యాత్రను జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దకోడెపాక రోడ్ షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. 80వేల కోట్ల ప్రజాధనంతో రైతాంగానికి రైతుబంధు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.ఈ నెల 30వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతలక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్‌లు మాధురిమహే, అనూష, మంజుల, రమేష్, సుమలత, ఎంపీటీసీలు వేణుగోపాలప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా ఉండాలి

చిట్యాల: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రజలు అండగా ఉండి మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక నిధులు కేటాయించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. గండ్ర వెంకట రమణారెడ్డిని ప్రజలు గెలిపిస్తేనే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు మేకల కుమార్, చిగురు రవి, బాశవేన భిక్షపతిలతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జాలిగపు కిష్టయ్య, నాయకులు దొడ్డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటె ధర్మారావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, నాయకులు ఎలేటి నర్సింహారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, జనార్ధన్, చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న కష్ట సుఖాల్లో పాలపంచుకుంటూ అందుబాటులో ఉంటున్నానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఏరియాలోని కేటీకే 5వ గనిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా పని చేసిన రెండు సార్లు 2వేల సింగరేణి క్వాటర్లు నిర్మించినట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా భూపాలపల్లిలో డబుల్‌బెడ్ రూం క్వాటర్లు నిర్మించినట్లు వివరించారు.



భూపాలపల్లి అర్బన్: కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌కు గౌడ సంఘాల మద్దతు

భూపాలపల్లి అర్బన్: జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి గౌడ సంఘాల జేఏసీ మద్దతు ఇస్తున్నట్లు గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఉమ్మడి జిల్లా కన్వీనర్ చిర్ర రాజుగౌడ్, జిల్లా గౌడ సంఘాల చైర్మన్ బుర్ర రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ సంఘాల అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 30గుంటల స్థలం, రూ.1కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. గండ్ర వెంకటరమణారెడ్డి పూర్తి మద్దతు ప్రకటించి ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తాటి అశోక్, బుర్ర కుమార్‌స్వామి, వేణుగోపాల్, శ్రీహరి, రవీందర్, గణపతి, సదానందం, శ్రీధర్, రాజమళ్ల పాల్గొన్నారు.



శాయంపేట: ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట: బతుకమ్మ ఎత్తుకున్న గండ్ర జ్యోతి

డబ్బు.. ప్రజా బలం మధ్యే పోరు

● భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి వీరయ్య



వాజేడు : ప్రచారంలో మాట్లాడుతున్న పొదెం వీరయ్య

చర్ల/వాజేడు: డబ్బు బలం, ప్రజా బలం మధ్యే ఎన్నికల పోరు జరుగుతోందని.. అయితే, ఈ పోరులో ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య వెల్లడించారు. చర్ల మండల కేంద్రం, పలు గ్రామాలతో వాజేడు మండలం ఎడ్జర్లపల్లిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని పదేళ్లుగా పాలిస్తున్నబీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలొచ్చే సరికి డబ్బు సంచులతో వస్తున్నారని మండిపడ్డారు. చర్లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ కావాలని కోరితే పట్టించుకోలేదని ఆయన గుర్తు చేశారు. అలాగే, భద్రాచలానికి నిధులు ప్రకటించినా ఇవ్వకుండా దేవుడితోపాటు ప్రజలను కేసీఆర్ మోసం చేశాడని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేలా తనను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, నాయకులు నల్లపు దుర్గాప్రసాదరావు, పరుచూరి రవికుమార్, ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి, యగ్గడి అంజయ్య, వాసు, ప్రసాద రాజు ఉన్నారు.

ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

చర్ల: మండలంలోని సరిహద్దు ఆదివాసీ గ్రామాల్లో శనివారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలు మావోయిస్టు ప్రాబల్య గ్రామాల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచార కార్యాక్రమంలో బీజాపూర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ జాకీర్, ఎంపీపీ సున్నం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీ సాధిస్తాం..

దుమ్ముగూడెం/భద్రాచలంటౌన్: భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యకు మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని సర్పంచ్‌లు తెలిపారు. దుమ్ముగూడెంలో శనివారం మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యాన సర్పంచ్‌లు సమావేశమై మాట్లాడారు. సర్పంచ్‌లు తెల్లం వరలక్ష్మి, వర్షా శివరామకృష్ణ, మడకం చంద్రశేఖర్, కొమరం బాలకృష్ణ, మడకం నాగేంద్రబాబు, కొర్సా అశ్విని, కట్టం కృష్ణ, కొర్స సునీత, పూజారి మోహన్‌రావు, వర్ష చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఇక భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం చేశారు. టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడగా, సరెళ్ల నరేష్, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, సతీష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.